దయచూడుమయా తిరుమలనిలయా, భక్తుల మొరవిని పాలించుమయా-

1. ఏతావునుండైనా నీకొండ చేరేము, ముడుపులు వొసగేము కన్నతండ్రి నీకై,

అజ్ఞానుల మా అపరాధములు సైచి ఆదుకోవేమయ్యా ఏడుకొండలవాడ – దయ-

2. ఇల వైకుంఠము- తిరుపతికొండ నిత్యకల్యాణముల నిలయము నీకొండ-

ఆకొండపై నీవు అలమేలుమంగతో ఆనందములతేలి మము మరిచినావా –దయ-

3. పిలచిన పలికే దైవమునీవని, కలియుగమందున ఘనత గాంచితివి,

చల్లనిస్వామి శ్రీవేంకటేశ మొరవినవేమయ్య ఓ శ్రీనివాసా – దయ

www.telugulyrics.org



Contributed By: Sarala Bulusu